తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం
19 జనవరి 2025
పేజీలు : 08
Follow :






# కొడంగల్ అభివృద్ధికి తొలి అడుగు

## సీఎం రేవంత్ కల సాకారం

- రైతులతో అధికారుల చర్చలు సఫలం
- లగచర్ల ఘటన అనంతరం అధికారుల తొలి విజయం
- పోలేపల్లిలో ఇండస్ట్రియల్ పార్కు గ్రీన్ సిగ్నల్

**వికారాబాద్ జిల్లా బ్యూరో జనవరి 18 (జనం సాక్షి) :** పాత చేదు జ్ఞాపకాలకు గుడ్ బై చెప్పి... కొత్త ఏడాదిలో అధికారులు నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. తొలి విజయం సాధించారు. అభివృద్ధికి నాంది బాట వేశారు. గ్రామంలో అడుగుపెట్టలేని స్థితిలో అధికారులు తొలి అడుగులు వేశారు . రైతులు అధికారుల తో జరిపిన చర్చలు సుఖాంతం కావడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే... వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లోని లగచర్ల పోలేపల్లి రోటి బండ తండా ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో కొడంగల్ నియోజకవర్గం లోని దుద్యాల మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. కానీ భూసేకరణ విషయంలో తలెత్తిన సమస్య కారణంగా అధికారులపై దాడి వరకు వెళ్లడంతో ప్రభుత్వం ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న ఫార్మా కంపెనీని రద్దు చేసుకొని దాని స్థానంలో మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం మిగతా 6లో..


**మన దేశంలో అభివృద్ధి పేరిట భారీ పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం భూసేకరణ చేసిన సందర్భాలలో భూమి ఎక్కువగా ఉన్నవాళ్లకే అధిక ప్రయోజనం చేకూరుతున్నది. గత పదేళ్ళుగా అన్ని రకాల భూ సేకరణలు 2013 భూసేకరణ చట్టం ఆధారంగానే జరుగుతున్నాయి. వికారాబాద్ జిల్లాలోని దుద్యాల మండలం, లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీల ఏర్పాటు కోసం 632 ఎకరాల 26 గుంటల భూసేకరణకు నోటిఫికేషన్ జారీ అయింది. ఇందులో సగం వరకు ప్రభుత్వ భూములు. కొన్ని దశాబ్దాల క్రితం లావునీ/ అసైన్మెంట్ పట్టాలు పొందిన గిరిజన లంబాడీ తెగవారు సాగు చేస్తున్నారు. మిగతావి ఎస్సీలు, బడుగు, బలహీన కులాలకు చెందినవి. గమనించవలసిన విషయం ఏమిటంటే- ఆధిపత్య కులాలుగా ఉన్న రెడ్డి సామాజికవర్గాల భూములు ఇందులో కేవలం ఒక ఎకరా పందొమ్మిది గుంటలు మాత్రమే!**

## షాబాద్‌లో దీక్ష పేరిట రైతులను మోసం చేసిన బిఆర్ఎస్

పవిత్రమైన చేవెళ్లని అపవిత్రం చేసిన బిఆర్ఎస్ నాయకులు
శుద్ధి కార్యక్రమం చేపట్టిన చేవెళ్ల కాంగ్రెస్
చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్
6



## కోకాపేటలో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**రాజేంద్రనగర్,జనవరి18(జనం సాక్షి) :** నార్సింగి మున్సిపాలిటీ కొకాపేట 5వ వార్డులో రూ. 50 లక్షల తో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్ 2 షెటర్లు , రూ. 4.5 కోట్లతో యాదవ్ సంఘం నూతన భవనం, రూ. 2.2 కోట్ల తో రాజీవ్ గృహకల్ప కాలనీ లో కమ్యూనిటీ హాల్ భవనం లను స్థానిక కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మున్సిపాలిటీ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ, వైస్ చైర్మన్ గోపాల విజయబాబు, టీపీసీసీ ప్రతినిధి యం. జైపాల్ రెడ్డి, గుడిమల్కపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, కమీషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు అమరేందర్ రెడ్డి, దుర్గేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**కేశంపేట, జనవరి 18 (జనం సాక్షి ) :** మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని టిడిపి నాయకులు జరుపుకున్నారు. ఈ సందర్భం గా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ముఖ్య మంత్రిగా నిరుపేద ప్రజల సంక్షేమానికి ఆయన అందించిన సేవలను స్మరించు కున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చుక్క శేఖర్ గౌడ్, టిడిపి గ్రామ ఉపాధ్యక్షులు పుట్నాల గణేష్, శ్రవణ్ కుమార్, శ్రీను, ప్రసాద్, రవి, మల్లేష్, జనార్ధన్, జగదీష్, పరమేష్, సంతోష్ పాల్గొన్నారు.

## చెన్నమ్మ అనే మహిళ రుణమాఫీకి అర్హురాలె కాదు

- తెలంగాణ సమాజాన్ని మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీ
- రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి




6





## ఎర్రమట్టి అక్రమ రవాణాదారుల అరెస్ట్

- జెసిపి టిప్పర్లు ట్రాక్టర్లు కారు సెల్‌ఫోన్‌ల స్వాధీనం
- ఎనిమిది మందిపై కేసు నమోదు
- వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా బ్యూరో జనవరి 18 (జనం సాక్షి):** అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఒకడు... కొందరు అధి కారుల అండతో మరొకడు. అర్ధరాత్రి అక్రమంగా ఖనిజ సంపదను అడ్డదారిన దోచేస్తున్నారు. అక్రమా ర్కులపై నిఘా పెట్టిన టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి అక్రమ రవాణాకు ఉపయోగించే వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అక్రమాలకు పాల్పడే వారి కారును సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేశారు. అక్రమ రవాణాకు ఉపయోగించే వాహనాలను సీజ్ చేశారు. విషయమై వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.అక్రమంగా ఇసుక, ఎర్ర మట్టి రవాణా చేస్తున్నా వారిపైన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు నిర్వహించినట్లు వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, ఎస్సై ప్రశాంత్ వర్ధన్ టీం అధికారులు జిల్లాలో అక్రమంగా ఇసుక, ఎర్రమట్టి రవాణా చేస్తున్నా 8 మందిని అదుపులోకి తీసుకోని మూడు ఇసుక ట్రాక్టర్లు, మిగతా 6లో..

# తెలుగు జాతి ఆత్మగౌవరాన్ని నింపిన ఎన్టీఆర్





## ఎన్టీఆర్ విద్యాసంస్థల డీన్ రామారావు

**మొయినాబాద్,18 జనవరి (జనం సాక్షి):** తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని పలు దిశల చాటిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని ఎన్టీఆర్ విద్యా సంస్థల డీన్ రామారావు అన్నారు. శనివారం స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని హిమాయత్నగర్ రెవెన్యూ పరిధిలో గల గండిపేట కుటీరంలో నందమూరితారకరామారావు వర్ధంతిని విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ కుటీరంలో గల స్వర్గీయ ఎన్టీరామారావు విగ్రహానికి విద్యా సంస్థల బృందం, విద్యార్థులు కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల డీన్ రామారావు మాట్లాడుతూ తెలుగు జాతీ ఆత్మగౌరవాన్ని అందరిలో నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన విశ్వ విఖ్యాత నట సార్వభౌముడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వెంకటేశ్వర్రావు, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మెరుగు సునీత




**కీసర, జనవరి 18(జనం సాక్షి):** మహిళా కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మెరుగు సునీత నియమితులయ్యారు. దమ్మాయిగూడకు చెందిన సునీత గతంలో రెండు సార్లు జిల్లా కార్యదర్శి గా పని చేసారు. ఈ మేరకు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి చేతులమీదుగా శనివారం నియామక ఉత్తర్వులను అందుకున్నారు. ఈ సందర్భంగా మెరుగు సునీత మాట్లాడుతూ తన నియామకానికి సహక రించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్గౌడ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీత రావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్, జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మీలకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఎన్టీఆర్ రామారావుకు ఘన నివాళులు

**మల్కాజిగిరి, జనవరి 18 (జనంసాక్షి) :** చరిత్ర పుటలలో తనకంటూ ఓ ప్రత్యేకమైన స్థానం సంపాదించు కున్న యుగపురుషులు నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు బత్తిని నరసింహ గౌడ్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా మౌలాలిలోని ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక, నిరుపేదల గుండెల్లో కొలువై ఉన్న దైవం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కొనియాడారు.వారిని స్మరించుకుంటూ ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నరేష్ ముదిరాజ్, సత్యనారాయణ, జాజుల రాములు, బాలరాజు యాదవ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## సాగు భూములు గుర్తించేందుకు అధికారులు పీల్డ్ సర్వే

**కొడంగల్ ,జనవరి18 జనంసాక్షి):** కొడంగల్ మండలం చిట్లపల్లి గ్రామములో శనివారం ఈనెల 26 నుండి రాష్ట ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలు కొరకు వ్యవసాయేతర భూములను గుర్తించేందుకు రెవెన్యూ అధికారులు పిల్డ్ సర్వే చేపట్టారు.ప్లాట్లు,వ్యవసాయ యోగ్యంలో లేకుండా, వెంచర్ చేసిన భూములు,ఇల్ల స్థలాలు గల భూములను గుర్తించి రికార్డులో నమోదు చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అనితా,ఆర్ఐ రాఘవెందర్, ఎఎస్వో రాజేందర్ రెడ్డి, ఏఈఓలు శ్రీపతి రెడ్డి, ఐసాక్ హెరల్డ్, జునియర్ అసిస్టంట్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు ఎన్టీఆర్



**మల్కాజిగిరి, జనవరి 18 (జనంసాక్షి) :** సమాజమే దేవాలయం పేదలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు.నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా మల్కాజిగిరిలోని సఫిల్ గూడా చౌరస్తా మరియు మౌలాలిలోని మహాత్మా గాంధీ నగర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ మల్కాజిగిరి పార్లమెంటు అడక్ కమిటీ సభ్యులు వగ్గు చంద్రశేఖర్ రావు, కరణం గోపి, రామకృష్ణ ముదిరాజ్, బిగుల్ల శ్రీనివాస్, కర్ణాటకం బిక్షపతి గౌడ్, గుంటి భీమ్రాజ్, ఎస్ రమేష్, సూరి, నర్సింగ్ రావు, సోమశేఖర్, సుమన్ బాబు, నరసమ్మ, నాగమణి, విజయలక్ష్మి, సుధాకర్, సుందర్, కృష్ణ, రాజు, లక్ష్మణ్, యాదగిరి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో భూముల పరిశీలన

**మొయినాబాద్, 18 జనవరి (జనంసాక్షి):** వ్యవసాయ యోగ్యం కాని భూములను పరిశీలించ డం జరుగుతుందని మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్కుమార్, మండల వ్యవసాయ అధికారి అనురాధారెడ్డిలు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్నమంగళారం, వీరన్నపేట్, కనకమామిడి గ్రామాల్లో రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా అధికారులు వ్యవసాయ యోగ్యం కాని భూములను పరిశీలించి నమోదు చేశారు. ఈ సందర్భంగా చిన్న మంగళారం లో మండల తహసీల్దార్ గౌతమ్కుమార్ రైతులతో సమావేశం నిర్వహించారు. అదే విధంగా కనకమామిడిలో మండల వ్యవసాయ అధికారి రైతులతో మాట్లాడారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా కార్యక్రమంలో రైతులకు సంబంధించిన భూములను క్షుణంగా పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. రైతు భరోసా పథకం కోసం సాగుకు పనికి రాని భూములను గుర్తించి సర్వేను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుజిత్రెడ్డి, ఏవో ప్రవీణ్, సునీల్, చిన్నమంగళారంలో మండల సర్వేయర్ జలజ, ఏవో కుమార్, రైతులు పాల్గొన్నారు.

## సాగు భూములను గుర్తించేందుకు ఫీల్డ్ సర్వే



**కొడంగల్, జనవరి 18 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26న సాగుకు అనుకూల భూములకు మాత్రమే పెట్టుబడి సహాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో కొడంగల్ మండలం సంగాయ పల్లి గ్రామములో శనివారం ఏఈఓ పావని పిల్ట్ సర్వే చేపట్టారు. ప్లాట్లు, వ్యవసాయ యోగంలేని భూములు, వెంచర్, ఇళ్ల స్థలాలు గల భూములను పరిశీలించడం జరిగిందన్నారు.

### భారత కమ్యూనిస్టు పార్టీ

# 100 వసంత ఉత్సవాల సంబరాలు

- భారత కమ్యూనిస్టు పార్టీ గొప్పతనాన్ని ప్రజలకు వివరించాలి
- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి పిలుపు



**చేవెళ్ల, జనవరి 18 (జనంసాక్షి) :** భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంత ఉత్సవాల సంబరా ల సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ గొప్పతనాన్ని ప్రజలకు వివరించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి పిలుపునిచ్చారు. చేవెళ్ల మండల పరిధిలో కందవాడ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామము అయినా నారాయణగూడలో భారత కమ్యూనిస్టు పార్టీ నూతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం గ్రామ కార్యదర్శి మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నియోజకవర్గం ఇన్చార్జి రామస్వామి హాజరై సిపిఐ నూతన జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్ పట్టణంలో ఏర్పడిందని, భారత స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని ఎంతోమంది అమరులు అయ్యారన్నారు. తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమంలో నైజాం పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ముందుండి పోరాటం చేసింది రజాకాలను తరిమికొట్టింది సిపిఐ పార్టీ అని ఇలాంటి గొప్ప చరిత్రను కార్యకర్తలు నాయకులు గ్రామ గ్రామాన వాడవాడలా ప్రజలకు తెలియపరచవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అదేవిధంగా ఈనెల 28వ తేదీన చేవెళ్లలోని కెజిఆర్ ఫంక్షన్ హాల్ లో చేవెళ్ల నియోజకవర్గం జనరల్ బాడీ మీటింగ్ ఉంటుందని, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపి రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు హాజరు అవుతున్నారని, పార్టీ శ్రేయోభిలాషులు రైతులు కర్షకులు కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జనరల్ బాడీ మీటింగ్ ను విజయవంతం చేయాలని తెలిపారు. ప్రజా సంఘాల నూతన కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని, ఏఐటీయూసీ కార్యదర్శిగా హాసన్, రైతు సంఘం కార్యదర్శిగా బాలరాజ్, మహిళా సంఘం కార్యదర్శిగా కళావతి ఆండాలు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి, కందవాడ గ్రామ కార్యదర్శి బండ ఎలీషా, బీరప్ప, శ్రీకాంత్, రామచందర్, నరసింహులు, బాలరాజ్, లలిత, మీనాక్షి, సుగుణమ్మ, హసన్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్యాబ్ డ్రైవర్లు ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా మెలగాలి

## లైసెన్సులు ఇన్సూరెన్స్ పేపర్లు తమ వద్ద ఉంచాలి



**శంషాబాద్, జనవరి 18 (జనంసాక్షి) :** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో రోడ్ సేఫ్టీ మాసోత్సవలలో భాగంగా శనివారం శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి పరీక్ష నాగభూషణం ఆధ్వర్యంలో ఎయిర్పోర్ట్ క్యాబ్ డ్రైవర్స్ తో సమావేశం నిర్వహించారు. ఏసిపి నాగభూషణం మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనను పాటిస్తూ విమానాశ్రయంలో ప్రయాణికులకు ఇబ్బందులను కలిగించకుండా మర్యాదపూర్వకంగా వెలగాలన్నారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. దేశ విదేశాల నుండి ఎంతోమంది ప్రయాణికులు వస్తుంటారు, పోతుంటారు, వారితో ప్రయాణం చేసేటప్పుడు మర్యాదలతో మెలగాలి దురుసుగా ప్రవర్తించవద్దు ప్రయాణికులను మీరు గౌరవిస్తేనే మీ వాహనాల్లో వాళ్ళు రావడానికి ఇష్టపడతారు. అంతర్జాతీయ విమానాశ్రయంలో క్యాబ్ డ్రైవర్ల ప్రవర్తన మంచిగా ఉంటేనే ఎయిర్పోర్టులో వచ్చే ప్రయాణికులు అందరికీ సురక్షితంగా భద్రంగా ఫీల్ అవుతారు. ఎయిర్పోర్ట్ కు మంచి పేరు వస్తుందన్నారు. ప్రతి ఒక్క క్యాబ్ డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ పేపర్లు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్జి ఐ ట్రాఫిక్ సీఐ, రాజు, ఎస్సైలు, ట్రాఫిక్ కానిస్టేబుల్స్, సిబ్బంది క్యాబ్ డ్రైవర్లు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చోరవతో సిసిరోడ్డు పనులు
- కాంగ్రెస్ పార్టీ యాలాల మండల నేతలు



**తాండూరు జనవరి 18(జనంసాక్షి) :** గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని యాలాల మండల కాంగ్రెస్ పార్టీ నేతలు పేర్కొన్నారు. శనివారం యాలాల మండల కేంద్రంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రత్యేక నిధులతో 15 లక్షలు మంజూరు చేయడం జరిగింది. యాలాల మండల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డీ చోరువతో ముసిరిపేట్ హనుమాన్ దేవాలయం నుండి చవిడి వరకు సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతోనే యాలాల కేంద్రంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని వెల్లడించారు. గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయి అంటే కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కో అప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ, ఎయంసి డైరెక్టర్ శ్రీనివాస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోల్ నాగయ్య, ఉపాధ్యక్షులు మోహిజ్,గ్రామ కమిటీ యూత్ కాంగ్రెస్ గౌరవ అధ్యక్షులు మారుతి, అధ్యక్షులు అశోక్ నాయి, ఉపాధ్యక్షులు యు.శేఖర్,వార్ల సులేమాన్, పేరి శ్రీనివాస్ రెడ్డి,బూర్ల పూరి నర్సిములు, బ్యాంక్ కృష్ణ, జీ.అనిల్,యు. నర్సిములు,మ్యాదరి రాజు గొల్ల శ్రీకాంత్ మరియు గ్రామప్రజలు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## తపస్ మంచాల మండలం టేబుల్ క్యాలండర్‌ను ఆవిష్కరించిన మండల విద్యాధికారి రాందాస్



**ఇబ్రహీంపట్నం, జనవరి 18 (జనం సాక్షి) :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ మంచాల మండల గోడ క్యాలెండర్ మరియు టేబుల్ క్యాలెండర్లను తపస్ రంగారెడ్డి జిల్లా మంచాల మండల అధ్యక్షులు రావుల శివకుమార్, ప్రధాన కార్యదర్శి మాధవరం రవీందర్ రావు, ఆధ్వర్యంలో మండల విద్యాధికారి రాందాస్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా 2025 తపస్ నూతన డైరీని ఎంఈఓకి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ, జిల్లా ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, ఉదారరి నరసింహ, మండల బాధ్యులు రావుల వెంకటేష్, చీర బాలరాజ్, జి.నరసింహ, దత్తాత్రేయ, గురుకుల టీచర్‌లు ఆర్ జంగయ్య, మహేష్ సిఎచ్. నర్సింహ, ఎం.వెంకటయ్య, మధు, కె.శంకర్, మరియు మండల సిఆర్పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ పాల్గొన్నారు.





# వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**నందిగామ జనవరి 18 (జనం సాక్షి) :** నందిగామ మండలం మజీద్ మామిడిపల్లిలో చేకూర్తి సుదర్శన్ , వాలీబాల్ అసోసియేషన్ మజీద్ మామిడిపల్లి గ్రామ యువకుల ఆధ్వర్యంలో 5వ రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను శనివారం షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్ల కాలంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ క్రీడలను, క్రీడా మైదానాలను నిర్వీర్యం చేసిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్లో క్రీడలకు పెద్దపీట వేసిందన్నారు. యువతపైనే దేశ భవితవ్యం ఆధారపడి ఉందని అందరూ ఏకతాటిపై ఉంటే విజయాలు మీ సొంతమవుతాయని ధైర్యం చెప్పారు. క్రీడల్లో గెలుపు ఓటమి సహజమని, ఓడినవారు బాధపడకుండ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని క్రీడాకారులకు సూచించారు. ఏ సమస్య వచ్చిన మీ ఎమ్మెల్యే శంకర్ మీ వెంటే ఉంటాడని భరోసా ఇచ్చారు. కార్యక్రమం లో స్థానిక కాంగ్రెస్ యువ నాయకుడు జినుగుంట్ల నవీన్ గౌడ్, శ్రీనివాస్, సతీష్, సురేష్, గడ్డం జంగయ్య క్రీడాకారులు ఉన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు మేలు



**శామీర్ పేట్ (జనంసాక్షి) :** మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా మజీద్‌పూర్ గ్రామానికి చెందిన అబ్బగౌని శంకరమ్మ కు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ 52,500 రూపాయల చెక్ ను వారి కొడుకు భిక్షపతి గౌడ్ కి అందజేశారు .ఈ కార్యక్రమం లో మండల నాయకులు వెంకట్ రెడ్డి, గ్రామాధ్యక్షులు అబ్బగౌని శ్రీకాంత్ గౌడ్, అబ్బగౌని వెంకటయ్య గౌడ్ పాల్గొన్నారు.

## నమూనా ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు స్థల పరిశీలన



**బొంరాస్ పేట,జనవరి 18(జనం సాక్షి):** మండలంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇంటింటి సర్వే దాదాపు పూర్తయింది. శనివారం మండల పరిషత్ కార్యాలయ సమీపంలో నమూనా ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు హౌసింగ్ డిప్యూటీ డిఈ మూడవత్ చందర్, ఎంపీడీవో వెంకన్ గౌడ్ స్థలాన్ని పరిశీలించారు.వారి వెంట సీనియర్ అసిస్టెంట్ గోపాలకృష్ణ ఉన్నారు.

### శ్రీ కట్టమైసమ్మ బోనాల జాతర

# ఉత్సవాలను విజయవంతం చేయండి

- రెండు రోజులపాటు ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు
- 26వ వార్డు కౌన్సిలర్ మంకాల రాఘవేందర్

**తాండూరు జనవరి 18 (జనంసాక్షి) :** పట్టణంలోని 26వ వార్డు విజ్ఞాన్‌పుర్ కాలనీ, గుమాస్తా నగర్‌లో కొలువు దిగిన శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో ఆదివారం, సోమవారం రెండు రోజుల పాటు బోనాల జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు 26వ వార్డు కౌన్సిలర్ మంకాల రాఘవేందర్, ఆలయ కమిటి సభ్యులు, తెలిపారు.ఈ జాతర ఉత్సవాల సందర్భంగా అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు వేల్లడించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడ జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జారతలో ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం అమ్మవారికి అభిషేకము, కుంకుమార్చన, మహా మంగళ హారతి, ఉదయం 9 గంటలకు పల్లకి సేవ ఊరేగింపు, జల్ది బిందె కార్యక్రమాలతో పాటు సాయంత్రం 5గంటలకు బోనాల ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సోమవారం సుప్రభాత సేవ, అభిషేకం, మహా మంగళహారతి కార్యక్రమంతో పాటు మధ్యాహ్నం 1 గంటల నుంచి మహా ప్రసాదం(అన్నదానం) వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జాతర ఉత్సవాలకు పట్టణ ప్రజలు భక్తలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

### నివేదికలు అందజేయాలంటూ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



**వికారాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 18 (జనం సాక్షి) :** అర్హులైన పేద ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు కృషి చేయా లని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శనివారం రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల అందజేతపై సంబంధిత శాఖల అధికారు లతో జూమ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన వారికి అందేవిధంగా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పరిశీలన ప్రక్రియను పూర్తిచేసి ఆదివారం మధ్యాహ్నం లోపు నివేదికలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. సాగు వినియోగంలో లేని భూములు, ఫామ్ హౌస్, రిసార్ట్ లలో నిర్మాణాలు చేపట్టిన భూములను కూడా గుర్తించి నివేదికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జూమ్ సమావేశంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డిపిఓ జయసుధ, డిసిఎస్ఓ మోహన్ బాబు, వ్యవసాయ శాఖ ఏడిఏ స్వరూప రాణి, హౌసింగ్ పిడి కృష్ణయ్య, ఆర్డీఓ వాసుచంద్రులు పాల్గొన్నారు.

## మహమ్మద్ ఇబ్రహీంకు శుభాకాంక్షలు వెల్లువ



**రంగారెడ్డి జిల్లా ప్రతినిథి జనవరి 18 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఇబ్రహీం జన్మదిన సందర్భంగా మార్కెట్ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ ఇబ్రహీంను మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువా పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో.. కాంగ్రెస్ పార్టీ నాయకులు అగ్గనూర్ బస్వాం, యువ నాయకులు ఖదీర్, ముబారక్ అలీ ఖాన్,ఇసాక్,మార్గం రాజేష్ కుమార్ ,జాఫర్, అలీ సబ్, షాఫీక్,టిల్లు తదితరులు పాల్గొన్నారు

## తెలుగువాడి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన నేత రామారావు



**బోడుప్పల్-జనంసాక్షి :**
తెలుగువాడి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత నందమూరి తారక రామారావు అని మల్కాజ్గిరి పార్లమెంట్ కార్యదర్శి వాసునూరి సన్నీ మరియు బోడుప్పల్ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు రామోల శ్రవణ్ కుమార్ అన్నారు. ఈ శనివారం బోడుప్పల్ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టిడిపి మల్కాజిగిరి పార్లమెంటు కార్యదర్శి వసునూరి సన్ని మరియు బోడుప్పల్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు రామోల శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు జాతికి వన్నె తెచ్చి జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి నవరస నటనా సార్వభౌముడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, సినీ రంగంలో మకుటం లేని మహారాజు తెలుగుదేశం పార్టీని స్థాపించి అనధి కాలంలోనే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి రాజకీయంగా ఎదగడానికి కృషి చేసిన గొప్ప మహనీయులు ఎన్టీఆర్ బానిసత్వం నుండి పటేల్ పట్వారి వ్యవస్థ నుండి తొలగించి పేద ప్రజలకు రెండు రూపాయలకెకిలో బియ్యం,గృహంలేని పేద ప్రజలకు పక్క గృహ నిర్మాణాలు కడు నిరుపేదలకు సంక్షేమ పథకాలు కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు తెలుగుజాతకి గర్వకారణం అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ కి భారతరత్న ఇవ్వాలని వారి వర్ధంతి సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాలయ్య యాదవ్,వీరమల్ల వెంకటేష్,శాస్త్రి, శ్రీకాంత్,అరుణ్, సాయి, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# సాకేత్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్

### కాలనీ సమస్యలు పరిష్కారానికి కృషి



కాప్రా జనవరి 19 ( జనం సాక్షి ):కాప్రా డివిజన్ పరిధిలోని సాకేత్ ఫేస్ -2 ఎక్స్ టెన్షన్ కాలనీ రెసిడెంట్స్ లో శనివారం స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో నెలకొన్న సమస్యలు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు ప్రధానంగా త్రాగునీటి సి.సి.రోడ్ల నిర్మాణము పనులు, వీటి దీపాలు వంట సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసు లు కోరారు. అనంతరం కార్పొరేటర్ స్వర్ణరాజ్ మాట్లాడుతూ కాలనీ నెలకొన్న సమస్యలు అధికారులతో మాట్లాడి త్వరలోనే కాలనీ సమస్యలు అన్నిటిని పరిష్కారానికి కృషిచేస్తానని హామీఇచ్చారు.
ఈ సందర్బంగా కాలనీవాసులు కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాకేత్ ఫేస్ -2 ఎక్స్ టెన్షన్ కాలనీ రెసిడెంట్స్ అసోసియేషన్ సభ్యులు,మేడ్చల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ విఠల్ నాయక్, కాప్రా డివిజన్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్, పడమటి మల్లారెడ్డి, పీ బాబూరావ్, సంతోష్ చారి, టి శ్రీహరి, రిజ్వాన్ ఖాన్, జి సత్యనారాయణ మరియు డివిజన్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జి అరుణ్ కిరణ్, విజయ్, అభి వర్మ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



## 6వ వార్డులో రూ.1.20 కోట్లతో అభివృద్ధి పనులు

రాజేంద్రనగర్, జనవరి18(జనం సాక్షి)
నార్సింగ్ మున్సిపాలిటీ 6వ వార్డులో రూ.1.20 కోట్లతో డ్రైనేజ్ సీసీ రోడ్లు లను శనివారం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ, 6వ వార్డ్ కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్ రావు మున్సిపల్ కమిషనర్ ,కోఆప్షన్ మెంబర్లు మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు వరం లాంటిది

గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు మోతిలాల్

బొంరాస్ పేట, జనవరి 18( జనం సాక్షి): ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు వరం లాంటిదని బొంరాస్ పేట మండలం సూర్యనాయక్ తండ గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు మోతిలాల్ అన్నారు. శనివారం గ్రామానికి చెందిన జ్యోతికి మంజూరైన రూ.62,500,రుక్కి బాయికి మంజూరైన రూ.11,500 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాండాకు చెందిన నాయకులు రాము, ప్రకాష్, మున్నా, రవి తదితరులు ఉన్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్



**నాచారం (జనంసాక్షి) :** నాచారం డివిజన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నాలా పై ఉన్న పాత బ్రిడ్జి స్థానంలో 94 లక్షల రూపాయలతో నిర్మించనున్న నూతన బ్రిడ్జి నిర్మాణ పనులకు సంబంధించి నాలా డైవర్షన్ పనులు శనివారం ప్రారంభమయ్యాయి. పనులను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్, కాప్రా ఈ.ఈ నాగేందర్ తో కలిసి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భవాని నగర్ రోడ్డు చాలా బిజీ రోడ్డు నాచారంలోని చాలా కాలనీలకు అలాగే మల్లాపూర్ లోని కొన్ని కాలనీలకు వెళ్లేవారు ఉపయోగించే రోడ్డు కావున బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, భూపాల్ రెడ్డి, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి ,దాసరి కర్ణ ,మక్బూల్ ,హరి ప్రసాద్ ,యాకి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి



**క్రాపా, జనవరి 19 (జనం సాక్షి ):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకొని చర్లపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద చర్లపల్లి లో తెలుగుదేశం పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి రుద్రగోని రామచందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రుద్రగోని రామచందర్ గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అని చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు ఎన్.టి.రామారావుకు భారతరత్న ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో కీసర ప్రేమ్ గౌడ్ రాగిరి నాదం గౌడ్, తైదల బీరప్ప, గడ్డం కృష్ణ ఉత్తేష్ణ , పి శ్రీనివాస్ కుమార్ కడియాల ఆటో గిరి అశోక్ గౌడ్,ఆదినారాయణ ఆనంద్ రావు,శ్రీను రాజేష్ ధర్మారావు కృష్ణ బార్కి తదితరులు పాల్గొన్నారు.



## జగద్గిరిగుట్ట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూముల కబ్జాను పరిశీలించిన హైడ్రా కమిషనర్

**కుత్బుల్లాపూర్ జనవరి 18 (జనం సాక్షి) :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జగద్గిరిగుట్ట వెంకటేశ్వర స్వామి ఆలయ భూముల కజ్జా పై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించేందుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఆలయ భూములతో పాటు పరికిచెరువు కబ్జా కు గురైందని వచ్చిన ఫిర్యాదులను పరిశీలించడానికి పరికిచెరువు పరిసర ప్రాంతాలను ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ హైడ్రా ఏర్పాటు అయిన తరువాత జరిగిన కబ్జాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కుల సంఘాల పేరిట భూకబ్జా చేసి ప్లాట్లు అమ్ముకోవ డానికి ఆయన తప్పుబట్టారు. గూగుల్ మ్యాప్ పరిశీలించి జూలై 2024 తర్వాత జరిగిన కబ్జాలను గుర్తించనున్నట్లు ఆయన తెలిపారు. కబ్జాదారులకు నోటీసులు పంపించి 15 రోజులలో చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక అధికారుల నిర్లక్ష్యాన్ని సైతం ప్రభుత్వానికి నివేదించనున్నట్లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సిఐ, స్టేషన్ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 8వ డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తాం



**బోడుప్పల్-జనంసాక్షి :**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించి మేయర్ అమర్ సింగ్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా మేయర్ స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ త్రిలేశ్వర్ రావు,డిఈ సాయి నాథ్ గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆనాధలకు చేయూత నివ్వాలి

### మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్



**శామీర్ పేట్ (జనంసాక్షి) :**
మేడ్చల్ నియెజకవర్గ కిసర మండల అద్యక్షులు కొల్ల క్రీష్ణ యాదవ్ అన్న కూమారుడు కొల్ల నరేష్ యాదవ్ ప్రదమ వర్దంతి సందర్భంగా మూడు చింతలపల్లి మండలం జగ్గన్ గూడ గ్రామంలో గల అనాద ఆశ్రమంలో 300 మందికి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా మేడ్చల్ మాల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కట్ కమిటి ఛైర్మన్ బోమ్మలపల్లి నర్సింహులు యాదవ్, మేడ్చల్ కౌన్సిలర్ నడికొప్పు నాగరాజు(చాప రాజు), మల్లేష్ గౌడ్, నవిణ్, కుటుంబ సభ్యులు శంకరమ్మ, వాసవి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా రేషన్ కార్డుల సర్వే : తహశీల్దార్ వై.వెంకటేశం



**బషీరాబాద్,జనవరి 18 (జనం సాక్షి) :**
బషీరాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం రోజున ప్రతి ఇం టింటా రేషన్ కార్డుల సర్వే కొనసాగుతుంది. గతంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను తహశీల్దార్ వై. వెంకటేశం పరిశీలిస్తు న్నారు. బషీరాబాద్ గ్రామంలో ఇంద్రా నగర్ కాలనీలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను అడిగి తెలుసుకు న్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపిఓ జయకర్, పంచాయతీ కార్యదర్శి, పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి గ్రామ సభలో నూతన సంక్షేమ పథకాలు

### రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

**శంషాబాద్, జనవరి 18 (జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ నూతన సంక్షేమ పథకాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఈ నెల తేదీ 21-01 -2025 నుండి 25-01-2025 వరకు ప్రతి గ్రామపంచాయతీలలో గ్రామసభలను ఏర్పాటు చేసి లబ్ధిదారుల ఎంపిక చేస్తారు. కావున ప్రతి గ్రామంలో గ్రామ సభలను ఏర్పాటు చేసి సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. గ్రామస్తులు ప్రతి ఒక్కరు గ్రామసభలో పాల్గొనాలి.

# ఎర్రమట్టి అక్రమ రవాణాదారుల అరెస్ట్

ఎర్రమట్టి తరలిస్తున్నా మూడు టిప్పర్ లు, ఒక జేసీబీ, ఒక కార్ మరియు 4 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. వారిపైన ఆయా పోలీస్ స్టేషన్స్ పరిధిలలో కేసులు నమోదు చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తెలియజేశారు.

వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధన్నారం గుట్ట నుండి ఎర్రమట్టిని తరలిస్తున్నా 5గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని మూడు ఎర్రమట్టి లోడ్ చేసిన టిప్పర్ వాహనాలు, ఒక జేసీబీ, ఒక కార్, 4 సెల్ ఫోన్లు వారి నుండి స్వాధీనం చేసుకొని వారిపైన వికారాబాద్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశారు .తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ట్రాక్టర్ మరియు యాలల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు ట్రాక్టర్ లు అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకొని ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని వారిపైన ఆయా పోలీస్ స్టేషన్స్ పరిధిలలో కేసు నమోదు చేయించడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది. జిల్లా లో పిడిఎస్ బియ్యం, ఇసుక, ఎర్రమట్టి, మోరం అక్రమ రావణాలు చేసిన, చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఒక ప్రకటనలో హెచ్చరించారు.అక్రమ రవాణాకు పాల్పడిన, ప్రోత్సహిఒచిన ఎంతటి వారు అయిన ఉపేక్షించేది లేదని,జిల్లాలో ఎవరైనా చట్టవ్యతిరేఖ, అసాంఘిక కార్యకలాపాలు పాల్పడిన, అక్రమంగా రావణాలు జరిపిన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారి ఆంజనేయులు సెల్ నెంబర్ 8712670022 ద్వారా సమాచారం అందించాలని ఎస్పీ నారాయణరెడ్డి తెలియజేశారు.

# వ్యవసాయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎఐపై వర్క్‌షాప్

**రాజేంద్రనగర్, జనవరి18(జనం సాక్షి):**
నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ రాజ్ వ్యవసాయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) అనే అంశంపై శనివారం వర్క్‌షాప్‌ను నిర్వహించారు.వ్యవసాయం, పశుపోషణ, గ్రామీణాభి వృద్ధి, పంచాయితీ రాజ్ స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జి)లలోని కీలక సవాళ్లను పరిష్కరించడంలో వర్క్‌షాప్ లక్ష్యాలను ఎఐ లోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ యొక్క విజన్‌ను వివరించిన ఎన్‌ఐఆర్డిపిఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్. జి. నరేంద్ర కుమార్ స్వాగత ప్రసంగంతో కార్యక్రమం ప్రారంభమైంది. జె ఆర్ కె. రావు, (రిటైర్డ్), ఓఎస్డి-కమ్-ఇంటీరిమ్ కోఆర్డినేటర్, ఎఐలో సిఓఈ, గ్రామీణ పాలనలో ఎఐ ఏకీకరణకు సంబంధించిన వర్క్‌షాప్ రోడ్‌మ్యాప్ నుండి అంచనాలపై అంతర్దృష్టులను అందించారు. ప్రారంభోపన్యాసం ఎన్.ఎన్. సిన్హా, భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మాజీ కార్యదర్శి. గ్రామీణ జీవనోపాధి పాలనను పెంపొందించడంలో ఎఐ యొక్క పరివర్తనాత్మక పాత్రను అతను హైలైట్ చేశాడు, సంక్లిష్ట సవాళ్లను పరిష్కరించగల సామర్థ్యాన్ని నొక్కి చెప్పాడు. సాంకేతిక సెషన్‌లలో ఎఐలో సిఓఈ స్థాపనపై , డైరెక్టర్ జనరల్, ఎన్‌ఐఆర్డిపిఆర్ ద్వారా ప్రదర్శన ఉంది, ఆ తర్వాత విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్ (డా.) శివేందు అభివృద్ధి కోసం ఎఐ సాధనాలపై వర్చువల్ సెషన్‌ను కలిగి ఉంది. సౌత్ ఫ్లోరిడా, యూఎస్‌ఏ పై వ్యవసాయం, పశుపోషణ, గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ స్వయం సహాయక సంఘాలు అనే ఐదు అంశాలకు సంబంధించిన కీలక సవాళ్లు అవకాశాలపై నిపుణులు చర్చించారు. ఆర్డిఅండ్ పిఆర్ సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రటరీ, డైరెక్టర్ల క్యాడర్‌లలో వివిధ రాష్ట్రాల నుండి దాదాపు 12 రాష్ట్రాల ప్రతినిధులు ఎం. రఘునాదన్ రావు, తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ కార్యదర్శి ఎఐ పరిష్కారాల ద్వారా పరిష్కరించగల నిర్దిష్ట సమస్య ప్రకటనలను సమర్పించారు. ప్రతి నేపథ్య ప్రాంతానికి మూడు కీలక సమస్యలు గుర్తించబడ్డాయి. ఉపకమిటీలు చర్య తీసుకోదగిన ఎఐ-ఆధారిత వ్యూహాలను నిర్వచించడానికి ప్రతిపాదించబడ్డాయి. సబ్‌కమిటీలను ఏర్పాటు చేయడం, రాష్ట్ర భాగస్వామ్యాన్ని పెంపొందించడం కోసం వ్యూహాత్మక రోడ్ మ్యాప్‌ను రూపొందించడంపై చర్చతో వర్క్‌షాప్ ముగిసింది. వారి ముగింపు వ్యాఖ్యలలో, డాక్టర్ జి. నరేంద్ర కుమార్, ఎఐ ఆధారిత గ్రామీణ పరివర్తనను నడపడానికి సహకారం ఆవిష్కరణల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. సుస్థిర గ్రామీణాభివృద్ధికి సాంకేతిక అనుసంధానం యొక్క కొత్త శకానికి నాంది పలికిన డా.ఎం.వి.రవిబాబు ధన్యవాదాలతో వర్క్‌షాప్ ముగిసింది.

# కల్వకుర్తి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు





**తలకొండపల్లి జనవరి18(జనంసాక్షి):**
కల్వకుర్తి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలను తలకొండపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.తలకొండపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను భారీగా ఏర్పాట్లు చేసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,ని గజమాలతో సత్కరించి శాలువాతో సన్మానించి వారితో కేక్ కట్ చేయించారు.పార్టీ శ్రేణులందరూ ఎమ్మెల్యేకు కేకును తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేశారు. అంతకముందు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదినం పురస్కరించుకొని పడకల్ గ్రామంలో పార్టీ శ్రేణులు,నాయకులు కలిసి ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని సందర్శించారు.అనంతరం తలకొండపల్లి సబ్ స్టేషన్ నుండి బస్టాండ్ వరకు డీజే పాటలతో ఓపెన్ టాప్ కారు పైనుంచి మండల ప్రజలకు,నాయకులకు అభివాదం చేస్తూ ర్యాలీ నిర్వహించారు.మండల కేంద్రంతో పాటు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి తమ అభిమాన నాయకుని జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. నా చివరి శ్వాస వరకు ప్రజలకు సేవ చేస్తానని, ప్రజలు తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు.తన పుట్టినరోజున అన్నదానం,వైద్య శిబిరాలు,రక్తదాన శిబిరాలు,పేదలకు పండ్లు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించిన నాయకులకు,పార్టీ శ్రేణులకు,అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ జన్మదిన వేడుకలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకుర్ ప్రభాకర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి,శతాబ్ది టౌన్షిప్ అధినేత కాసు శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు కసిరెడ్డి విజేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు,పీసీసీ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ,మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్,ఏఎంసి డైరెక్టర్లు అంజయ్య గుప్తా,అజీమ్,వెంకట్ రెడ్డి,శ్యాంసుందర్ రెడ్డి,కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి,సీనియర్ నాయకులు దేవిడ్ రేణురెడ్డి,కాకి కృష్ణ,తిక్కల వెంకటయ్య,రవీందర్ యాదవ్ డిగ్రీ కృష్ణ,ఆవంచ నరసింహారెడ్డి,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్,తుమ్మ నరసింహ, మీసేవ మల్లేష్ పోతుగంటి గణేష్,బొల్లా యాదగిరి,జాజాల శేఖర్, నరేష్ గౌడ్, అజీజ్, ఆరిఫ్, రవీందర్ నాయక్,మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు,ప్రజా ప్రతినిధులు,పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కొడంగల్ అభివృద్ధికి తొలి అడుగు

చేసింది. అందులో భాగంగానే రెండవ నోటిఫికేషన్ జారీ చేసింది. ఫార్మా కంపెనీ ఏర్పాటు విషయంలో జరిగిన ఘటనలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం సుహృదయ వాతావరణంలో మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమయ స్ఫూర్తితో రైతులతో ముఖాముఖి చర్చలు జరిపారు. రైతుల న్యాయమైన కోరికలు తీర్చడానికి కలెక్టర్ అంగీకరించారు. రాష్ట్ర ప్రభుత్వంతో పలు దఫాలు చర్చలు జరిపి ప్రభుత్వం ప్రకటించిన ప్రైస్ ను రైతులకు వివరించి వారిని ఒప్పించారు. అంగీకార పత్రం తీసుకున్నారు. రైతులు భూమి ఇవ్వడానికి సుముఖంగా ఉండడంతో దుద్యాల మండలం పోలేపల్లి గ్రామంలో73.39 ఎకరాల్లో మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు లైన్ క్లియర్ అయింది. 34 మంది రైతులతో జరిపిన చర్చలు సఫలమయ్యాయి. లగ చర్ల ఘటన అనంతరం పోలేపల్లి భూసేకరణలో ఏమైనా సమస్యలు తలెత్తుతాయని ఆలోచనలో ఉన్న కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఎలాంటి సమస్య తలెత్తకుండా మల్టీ పర్పస్ ఇండస్టల్ పార్క్ మార్గం సుగమనమైంది. కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధిని చాలెంజ్ గా తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి కోసం తొలి అడుగు వేసినట్లు అయింది. ఎలాగైనా కొడంగల్ నియోజకవర్గంలో ఫార్మా. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేసింది. అనుకోని కొన్ని సంఘటనలతో ఫార్మకు బ్రేక్ పడిన ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధికి లైన్ క్లియర్ అయింది. దీంతో అధికారులపై ఉన్న ఒత్తిడి కాస్త తగ్గినట్లు అయింది. లగచర్ల ఘటన అనంతరం రాష్ట్ర ప్రభుత్వ రెండవ నోటిఫికేషన్ తో మళ్లీ ఏమైనా సంఘటనలు పునావృతం అవుతాయేమోనని ఊహగానాలకు తెరపడినట్లు అయింది. అంతేకాకుండా గతంలో కంటే ఇప్పుడు ప్రైజ్ మనీని ఎకరానికి 10 లక్షల నుంచి 20 లక్షలు పెంచారు. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల సాకారమై నట్లు అయింది.

# చెన్నమ్మ అనే మహిళ రుణమాఫీకి అర్హురాలె కాదు


**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 18 (జనంసాక్షి):**
తెలంగాణ సమాజాన్ని మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీ అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు..శనివారం గాంధీ భవన్ లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. ఆరు గ్యారెంటీలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఫైర్ అయ్యారు.షాబాద్ లో కేటీఆర్ రైతు దీక్షలో చెన్నమ్మ అనే మహిళకు రుణ మాఫీ కలేదు అని అన్నారు .చెన్నమ్మ అనే మహిళ రుణమాఫీకి అర్హురాలు కాదు..చెన్నమ్మ భర్త జోగిరెడ్డి 2021లో 54,000 రుణం తీసుకున్నడు.. తర్వాత తన పేరు మీద ఉన్న భూమిని తన కొడుకుల పేరు మీదకు మార్చాడు..అదే భూమి మీద తన కొడుకులు మళ్లీ రుణం తీసుకున్నరు.. తీసుకున్న రుణం మొత్తాన్ని మాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.2021లో తీసుకున్న రుణం అంటున్నవ్.. అప్పుడు అధికారంలో ఉన్న దరిద్రుడు ఎవడు అని కేటీఆర్ పై ఫైర్ అయ్యారు .

# షాబాద్‌లో దీక్ష పేరిట రైతులను మోసం చేసిన బిఆర్ఎస్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 18 (జనంసాక్షి):** షాబాద్‌లో దీక్ష పేరిట రైతులను మోసం చేసిన బిఆర్ఎస్ అని పామేన భీమ భరత్ అన్నారు.శనివారం షాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో పామేన భీమ భరత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండు పర్యాయాలు యావత్ తెలంగాణ సమాజాన్ని మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీ లక్ష రుణమాఫీల కోసం రెండు పర్యాయాలు దాంతో పాటుగా ఓరి ఏస్తే స్టోరీ అన్నట్టుగా రైతులకు నష్టపరిహారం చేయకుండా ఇక్కడి ప్రజా ధనాన్ని రెండు లక్షల రూపాయలు పంచినటువంటి దుర్బుద్ధి కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు.ఆరు గ్యారెంటీలు కచ్చితంగా అమలు చేస్తాం ప్రజలకు ఉంటాం...కాంగ్రెస్ పార్టీ చెప్పినటువంటి ప్రజలకు ఇచ్చినటువంటి ఎన్నికల్లో అన్ని హామీలను అమలు చేయడం జరిగింది అని అన్నారు. మీ అందరికి తెలుసు మహిళలకు ఉచితంగా బస్సులలో ప్రయాణం చేసేటటువంటి సౌకర్యం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బిఆర్ఎస్ కు కుట్రపూరితమైన రాజకీయాలు చేస్తుంది.అదేవిధంగా వరంగల్ లో రైతు డిక్లరేషన్లు కాంగ్రెస్ పార్టీ చేసింది తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతీయ నాయకులు ప్రజలకు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఇచ్చిన మేరకు కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత అదేవిధంగా ఎవరైతే వ్యవసాయ కూలీలు ఉండరో వాళ్ళు కౌలు రైతులకు 13 వేల రూపాయలు అనుకున్న ఇప్పుడు ఉన్నటువంటి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఉంచుకొని 12 వేలకు మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరి సతీష్ ,సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి , చల్ల మాధవ రెడ్డి, పామేన భార్గవ్ రామ్, తమ్మలి రవీందర్, మాజీ ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, పెంట రెడ్డి,అస్మాత్ పాషా ,చేవెళ్ళ నియోజక వర్గం సీనియర్ నాయకులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చులకు లయన్స్ క్లబ్ చేయూత

**శేరిలింగంపల్లి జనవరి 18( జనంసాక్షి)**




అనారోగ్యం తో బాధపడుతున్న మహిళకు లయన్స్ క్లబ్ ఆఫ్ హెూప్ చేయూతనందించింది. చందా నగర్ హుడా కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో అల్మాస్ గూడ కు చెందిన ఉమాదేవి అనారోగ్యం తో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న క్లబ్ ఫౌండర్ అధ్యక్షుడు కొండ విజయ్, కో ఆర్డినేటర్ రమణ చేతుల మీదుగా బాధితురాలకు రూ 10 వేల రూపాయలను అందచేశారు. తమ క్లబ్ ద్వారా రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు కొండ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ హెూప్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ట్రెజరర్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు బర్కా మల్లేష్ యాదవ్, సింగిదారి రాజశేఖర్, మారం ప్రసాద్ పాల్గొన్నారు.




# నిరుపేదల కోసం నిరంతరం సేవా కార్యక్రమాలు

- **రొంపల్లి సంతోష్ కుమార్ జన్మదినం సందర్భంగా నిత్యవసర వస్తువుల వితరణ**

**తాండూరు జనవరి18( జనంసాక్షి) :** నిరుపేదల కోసం నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం కోశాధికారి, తెలంగాణ రాష్ట్ర వైశ్య ఫెడరేషన్ కార్యదర్శి, సేవారత్న అవార్డు గ్రహీత రొంపల్లి సంతోష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం తాండూరు పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త రొంపల్లి సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పుట్టిన రోజు సందర్బంగా రొంపల్లి సంతోష్ కుమార్ తాండూరు మండలం బెల్కటూర్ గ్రామానికి చెందిన ఎర్రనోళ్ల నర్సమ్మ అనే మహిళకు స్వయం ఉపాధి పొందేందుకు కుట్టు మిషన్‌ను అందజేశారు. అదేవిధంగా పెద్దేముల్ మండలంలోని శ్రీవాణి విద్యామందిర్ పాఠశాలకు విద్యార్థుల కోసం బెంచీలను పంపిణీ చేశారు. ఇందుకు మహిళతో పాటు స్కూల్ ప్రిన్సిపల్ రొంపల్లి సంతోష్ కుమార్‌కు ధన్యవాదాలు తెలిపి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని కన్యాపాఠశాల హనుమాన్ దేవాలయ భజన కమిటి సభ్యులు కూడా హాజరై రొంపల్లి సంతోష్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రొంపల్లి సంతోష్ కుమార్ మాట్లాడుతూ జన్మదినం సందర్భంగా మహిళకు కుట్టు మిషన్, విద్యార్థుల కోసం బేంచీలు అందజేయడం సంతోషం కలిగించిందన్నారు. పేదల కోసం తనవంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, సోము, అసద్ అలీ, గౌరీ శంకర్, మహేష్, తదితరులు ఉన్నారు.

# సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో ఆన్లైన్ శిక్షణ



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ లో దరఖాస్తులు కోరబడుచున్నవి నేషనల్ అకాడమీ అఫ్ సైబర్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉపాధి అవకాశాలు గల వివిధ కేంద్ర ప్రభుత్వ ఆమోదితసైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హాకింగ్ కోర్సుల్లో ఆన్లైన్ లో శిక్షణకై రాష్ట్ర వ్యాప్తంగా ఆన్లైన్ లో దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ డిప్లొమా అభ్యర్థులనుండి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. కోర్సులు: సైబర్ సెక్యూరిటీ ఆఫీసర్, డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హాకింగ్, పీజీ డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ ఎథికల్ హాకింగ్. కోర్సు ఫీజులో 50% తగ్గింపు. శిక్షణ అనంతరం కేంద్రప్రభుత్వ సర్టిఫికెట్స్ ప్రధానం చేయబడును.

సైబర్ సెక్యూరిటీ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు దేశ, విదేశాలలో విస్తృత ఉపాధి అవకాశాలు గలవు. సైబర్ సెక్యూరిటీ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు ఐటీ, సాఫ్ట్ వేర్ రంగం లో ఇన్ఫర్మేషన్ ఆఫీసర్, ఇన్ఫర్మేషన్ అనలిస్ట్, పెనెట్రేషన్ టెస్టర్, సెక్యూరిటీ ఆర్కిటెక్ట్, ఐటీ సెక్యూరిటీ ఇంజనీర్, సెక్యూరిటీ సిస్టమ్స్ అడ్మినిస్ట్రేటర్ మొదలగు ఉద్యోగావకాశాలు గలవు. ఈ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు విదేశాలలో అధిక వేతనాలతో ఉత్తమ ఉపాధి అవకాశాలు గలవు

ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు వెబ్ సైట్ : www.nacsindia.org ధరఖాస్తులు స్వీకరించుటకు చివరి తేదీ: 25/01/2025

ఇతర వివరాలకు సుమప్రదించాల్సిన ఫోన్ నెంబర్: 7893141797



కాప్రా డివిజన్‌లోని శ్రీరామ్ నగర్ కాలనీలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ తో తరచూ విద్యుత్ సరఫరాలో సమస్య తలెత్తుతుంది. దీంతో కాలనీవాసులు కాంగ్రెస్ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ విఠల్ నాయక్ దృష్టికి తేవడంతో ఆయన వెంటనే ఎలక్ట్రికల్ సత్యనారాయణ తెలిపగా,లైన్ మెన్ మురళి సిబ్బందితో వచ్చి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్బంగా శ్రీరామ్ నగర్, బంజారా కాలనీల వాసులు హర్షం వ్యక్తం చేస్తూ శ్రీ విఠల్ నాయక్ ధన్యవాదములు తెలిపారు.

(కాప్రా జనంసాక్షి)

### ఎలివేటెడ్ కారిడార్‌తో

# ఆలయాలకు ముప్పు

**బొల్లారం, జనవరి 18:**

రాష్ట్ర ప్రభుత్వం ప్యారడేజ్ నుంచి శామీర్‌పేట వరకు చేపట్ట నున్న ఎలివేటెడ్ కారిడార్‌తో కంటోన్మెంట్ వ్యాప్తంగా సుమారు 25 దేవాలయాలు కూల్చివేతకు గురవుతున్నాయని, తద్వారా విలువైన చారిత్రక సంపదను కోల్పోతా మని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులు పేర్కొన్నారు. దేవాలయాల రక్షణకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గం ఎంచుకోవాలని కోరారు. శనివారం కంటోన్మెంట్ బోయిన్‌పల్లి చిన్నతోకట్ట సంజీవని ఆంజనేయస్వామి ఆలయంలో సమితి ప్రతినిధులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమితి ఎగ్జిక్యూటివ్ టీఎన్. మురారి మాట్లాడు తూ.. ఎలివేటేడ్ కారిడార్ నిర్మాణంలో పురాతన దేవాలయాలను కూల్చివేయడం తగదన్నారు. హిందువుల మనోభావాలు గౌరవించి దేవాలయాలు కూల్చకుండా ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేయాల న్నారు. ప్రభుత్వం ఆలయాల కమిటీ సభ్యులతో చర్చలు జరిపి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. తిరుమలగిరి మండలం చిన్న తోకట్ట న్యూ బోయిన్‌పల్లి సర్వే నంబర్ 75లో ఉన్న ఆంజనేయస్వామి ఆలయానికి సంబంధించిన 23 గుంటల భూమి విషయం హైకోర్టులో ఉన్నదన్నారు. ఈ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం చట్టవిరుద్ధమని, దీనిని తాము ఖండిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఈ విషయమై పునరాలోచన చేయాలని కోరారు. సమావేశంలో సమితి సభ్యులు మురారి,అనిల్ కుమార్, మన్నె శ్రీనివాస్, ముత్యాలమ్మ ఆలయ ప్రధాన పూజారి మహేశ్, రాజ్‌కుమార్, బాలకృష్ణ, నరేందర్‌గౌడ్, నర్సింగ్, ఆలయ ఈఓ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**తాండూరు జనవరి 18(జనంసాక్షి) :** మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన బ్యాగరి.హనుమప్ప మృతి చెందారు. విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న, బివిజి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్ మృతుని అంత్యక్రియలకు నిమిత్తం మూడు వేల రూపాయలు అంతారం మాజీ ఉపసర్పంచ్ నక్కల జివరత్నం ద్వారా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్ మృత్తిని కుటుంబానికి ఆర్థిక సాయం గ్రామ నాయకులైన పెండ దేవదానం ద్వారా మూడు వేల రూపాయలు అందజేశారు, ఈ కార్యక్రమంలో బొడ్డే అనంతయ్య, సంఘం పుట్రాజ్ తుమ్మలపల్లి నర్సప్ప ,ఎల్మకన్య సహకార సంఘం డైరెక్టర్ పెండ నర్సిములు, జంగని లాజర్, పెండ ప్రకాష్, మ్యాతరి వెంకటయ్య గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# మిత్రమా...మళ్లీ ఎప్పుడు కనబడతావు

### 1995-96ఎస్ ఎస్ సి పూర్వ విద్యార్థులు

### పీఎన్ పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు గణపురం రాఘవేందర్ గౌడ్



**కుల్కచర్ల, జనవరి 18(జనం సాక్షి):** మిత్రమా మళ్లీ ఎప్పుడు కనబడతావు అంటూ 1995-96 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు కన్నీళ్లు పెట్టుకున్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంకు చెందిన డొల్లి మాధవి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించి ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంతక్రియలకు 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. తమ కళ్ల ముందు సంతోషంగా తిరిగిన స్నేహితురాలు నేడు లేదనే విషయం జీర్ణించుకోలేక కన్నీళ్లు పెట్టుకున్నారు. అనంతరం పీఎన్ పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు గణపురం రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ..పిల్లల చదువుపై ఆటంకం కలగకుండా ఉన్నత చదువులు చదివేందుకు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోడల్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చంద్రప్రకాష్, అల్లం శ్రీనివాస్ (ఈటీవీ తెలంగాణ), పగిడాల నరసింహులు (వార్త దినపత్రిక) తదితరులు పాల్గొన్నారు.

# జనం మెచ్చిన పత్రిక- జనం సాక్షి దినపత్రిక

### జనం సాక్షి దినపత్రిక 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



**కుల్కచర్ల, జనవరి 18 (జనం సాక్షి):** కుల్కచర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం జనం సాక్షి విలేఖరి తుప్పలి అరవింద్ కుమార్ ఆధ్వర్యంలో కుల్కచర్ల తహసీల్దార్ మురళీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ చేతుల మీదుగా "జనం సాక్షి దినపత్రిక" 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జనం మెచ్చిన పత్రిక జనం సాక్షి పత్రిక అని కొనియాడారు. జనం సాక్షి పత్రికకు రానున్న రోజుల్లో మంచి గుర్తింపు పొంది ప్రజాదరణ పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్ రాములు, బిఆర్ఎస్ నాయకులు రాములు గౌడ్ ఈశ్వరయ్య దళిత సంఘాల నాయకులు బైండ్ల రాంచందర్, జె వెంకటయ్య, ప్రజాతంత్ర విలేఖరి రాఘవేంద్ర చారి, శివాని శ్రీనివాస్, అంతారం డప్పు వెంకట్, పీరంపల్లి రాములు, పెంటయ్య పాల్గొన్నారు.

# అవయవదానంతో.. పునర్జన్మనిచ్చారు

ఖైరతాబాద్, జనవరి 18: రోడ్డు ప్రమాదంలో తాము మరణించినా తమ అవయవాలను దానమిచ్చి ఓ రైతు, ఓ ప్రైవేటు ఉద్యోగి మరికొందరికి పునర్జన్మనిచ్చారు. జీవన్‌దాన్ నోడల్ అధికారి డాక్టర్ శ్రీభూషణ్ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా చేగొమ్మ మండల కేంద్రానికి చెందిన బుర్రా మహేశ్ (25) ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఈ నెల 15న తన ద్విచక్రవాహనంపై వెళ్తుండగా, మరో బైకు వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహేశ్‌ను ప్రైవేట్ దవాఖానలో చేర్పించగా, ఈ నెల 17న బ్రెయిన్‌డెడ్‌కు గురైనట్లు వైద్యులు నిర్ధారించారు. కుటుంబ సభ్యులను కలిసిన జీవన్‌దాన్ ప్రతినిధులు అవయవదానం విశిష్టతను వివరించగా అందుకు అంగీకరించారు. కాలేయం, రెండు మూత్రపిండాలను సేకరించినట్లు డాక్టర్ శ్రీభూషణ్ రాజు తెలిపారు.